పనుల్లో వేగం పెంచాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

సూచనలు చేస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, మార్చి 12 : మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి ఏప్రిల్ చివరి నాటికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని అప్పక్‌పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా దవాఖాన భవనంలో కొనసాగుతున్న మెడికల్ కళాశాల వసతి, సౌకర్యాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలను పరిశీలించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని జిల్లా దవాఖానలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ గది, కంటి, డెంటల్ తదితర వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగుల వద్ద దురుసుగా ప్రవర్తించకుండా చూడాలని హెడ్ నర్సుకు సూచించారు. దవాఖాన ఆవరణలో ఇటీవల వేసిన సీసీ రోడ్డును, రోగుల బందువుల కోసం ఏర్పాటు చేసిన విశ్రాంతి షెడ్డును పరిశీలించారు. షెడ్డు చుట్టూ గ్రీన్ కవర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ రంజిత్‌కుమార్, ఆర్ఎంవో పావని, సిబ్బంది ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

నారాయణపేట టౌన్, మార్చి 12 : నిబంధనలకు లోబడి లేఅవుట్లకు అనుమతి ఇవ్వాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సర్వేనెంబర్ 197, 392 లేఅవుట్లను ఆయన తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లేఅవుట్లను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

లింగనిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

- డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి

నారాయణపేట టౌన్, మార్చి 12 : ప్రైవేట్ దవాఖానల్లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ప్రైవేట్ నర్సింగ్ హోం డైరెక్టర్లు, వైద్యులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రైవేట్ దవాఖానల్లో సాధారణ ప్రసవాలే చేయాలని, సిజేరియన్ చేయరాదన్నారు. అధిక సంఖ్యలో సిజేరియన్ కాన్పులు చేసిన దవాఖానపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

సమావేశంలో ఎంహెచ్ఎన్ పీవో శైలజ, ప్రైవేట్ దవాఖానల డైరెక్టర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధితోనే దేశ ప్రగతి

వర్క్‌షాప్‌ను ప్రారంభిస్తున్న పీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రవీణ

జడ్చర్ల టౌన్, మార్చి 12 : అన్నిరంగాల్లో మహిళల అభివృద్ధితోనే దేశ ప్రగతికి దోహదమవుతుందని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిత విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వర్క్‌షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, విద్యార్థినులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానంలో స్థిరపడాలని సూచించారు. మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ సుభాషిణి మాట్లాడుతూ ఎన్ని అవరోధాలు వచ్చినా అవకాశాలుగా మలచుకొనే శక్తి మహిళలకు ఉంటుందన్నారు. సుశ్రుత దవాఖాన డాక్టర్ ప్రతిభ మాట్లాడారు. సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి సమస్యలను గురించి అవగాహన కల్పించారు. పాలమూర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ మహిళా సాధికారతలో సామాజిక సేవా సంస్థల పాత్ర అనే అంశంపై వివరించారు. కార్యక్రమంలో లక్కీ బ్యూటీకేర్ వ్యవస్థాపకురాలు యశస్విని, శ్రీసాయి బొటిక్ వ్యవస్థాపకురాలు శ్రీదేవి, అధ్యాపకులు నీరజ, మంజుల, భార్గవిలత, రమాదేవి, లత, రజిని, మాధవి, సింధు, జగన్, బాలరాజు, విఠల్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Ravulapally Village కి చెందిన Thonda Srisailam S/o Thonda Anjaiah, aged 44 years, Occ: Agriculture, R/o H.No.1-3, Ravulapally Village, Polkampally, Annasagar Gram Panchayath, Bhoothpur Mandal, Mahabubnagar Dist., **- Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ - I గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, షాద్‌నగర్ బ్రాంచ్ - I వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

ఆస్తి వివరాలు : Residential house plot No.81 part extent 126.66 Sq.Yards, (105.88 Sq.Meter) in Sy.No.12, situated within the limits of Bhoothpur Village & Mandal, Mahabubnagar. Dist., **హద్దులు : East :** Sy.No.13, **West:** 20Ft. Road, **North:** Plot No.82, **South:** Remaining Part of Plot No.81

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Anjaneyulu S/o Esari Ayyalappa, age 37 years,Occ: Business, R/o H.No.22-9, Makthal town & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower, / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential plot bearing plot No.28, admeasuring 200.00 Sq. Yrds., out of Sy.No.60, 60/E1, 60/E2 situated at Sai Shiva Nagar Colony, Makthal Village Shivara of Makthal Makthal, Narayanpet Dist., which is bounded as under; **East:** Plot NO.23, **West:** 25 Ft. Road, **North:** Plot No.29, **South:** Plot No.27.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బాలల హక్కులను కాపాడాలి

మక్తల్ టౌన్, మార్చి 12 : మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని 5వ వార్డు మైనార్టీ కాలనీలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు.

అప్రమత్తంగా ఉండాలి

కృష్ణ, మార్చి 12 : మండలంలోని తెలంగాణ-కర్ణాటక బార్డర్‌లోని చేగుంట చెక్‌పోస్ట్, కృష్ణా బ్రిడ్జి చెక్‌పోస్ట్ పోలీసులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ అన్నారు. మంగళవారం బార్డర్ చెక్‌పోస్టులను ఆయన పరిశీలించారు. కర్ణాటక రాష్ట్రం నుంచి మద్యం, డబ్బు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాంత్‌కుమార్

నారాయణపేట/నారాయణపేట రూరల్, మార్చి 12 : మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడిగా కాంత్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా మత్స్య సహకార సంఘం నూతన పాలకవర్గం కొలువుదీరింది. జిల్లా అధ్యక్షుడిగా కాంత్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నర్సింహులునాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ ఏడీ రాణాప్రతాప్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

మరికల్, మార్చి 12 : ఆర్మీలో పని చేసి మరికల్ ఎస్సై మురళిని రిటైర్డ్ ఆర్మీ జవాన్లు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్సై మురళిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మరికల్, మార్చి 12 : మండలంలోని అప్పంపల్లిలో రూ.5లక్షల వ్యయంతో నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ధన్వాడ సింగల్‌విండో చైర్మన్ వెంకట్రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు సూర్యమోహన్, కృష్ణయ్య, వీరన్న, రాజు పాల్గొన్నారు.

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తాం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్ : ముంపుగ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ అర్బన్, మార్చి 12 : ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరిస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్ మండలంలోని సంగంబండ ప్రాజెక్టు కింద ముంపుగ్రామాలు నేరడ్‌గోమ్, ఉజ్జెల్లిలో ఎమ్మెల్యే పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంగంబండలో ఉన్న బండను తొలగించకపోవడంతో మక్తల్, ఊట్కూర్ మండలంలోని తొమ్మిది గ్రామాలకు దాదాపు 20వేల ఎకరాలు సాగునీరు అందించవచ్చన్నారు. కార్యక్రమంలో బీకేఆర్ ఫౌండేషన్ బాలకృష్ణా రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఆనంద్‌గౌడ్, రాజప్పగౌడ్, గోపాల్‌రెడ్డి, మౌలాలి, నాగప్ప, శివరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్ ఉన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

మక్తల్ టౌన్, మార్చి 12 : విద్యార్థులు ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్‌కు చెందిన వెంకట్‌రెడ్డి సంగంబండ ప్రాథమికోన్నత పాఠశాలకు 500లీటర్ల నీటిశుద్ధి యంత్రాన్ని వితరణ చేయగా, ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు నీటిశుద్ధి యంత్రాన్ని అందించడం అభినందనీయమన్నారు.

పాలమూరులో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, మార్చి 12 : టాస్క్ సంస్థ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను రాబోయే మూడు వారాల్లోపు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్, నాలెడ్జ్ టాస్క్ సంస్థ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అనుమతి ఇచ్చారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్ వద్దనున్న టాస్క్ కార్యాలయంలో సీ ఈవో శ్రీకాంత్‌తో ఎమ్మెల్యే మహబూబ్‌నగర్ పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని ఐటీఐ, ఒకేషనల్, ఇంటర్, డిగ్రీ కళాశాలలో చదువుతున్న వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. రెండు, మూడు వారాల్లో సెంటర్‌ను ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, టాస్క్ సీఈవో శ్రీకాంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లాగ్ మార్చ్

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 12 : జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని ఏఆర్ అడిషనల్ ఎస్పీ సురేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భరోసా, ధైర్యం కల్పించడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ చేస్తున్నామన్నారు. కవాతులో టూటౌన్ సీఐ స్వామి, ఎస్సై విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కోయిలకొండ, మార్చి 12 : మండలంలోని అనంతపూర్‌లో దళితులను గుడిలోకి రానివ్వకుండా అడ్డుకొన్న వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంగళవారం దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు తాసీల్దార్ భరత్‌గౌడ్‌కు వినతిపత్రం అందించారు. గ్రామంలో శివమాల వేసిన దళితులను గుడిలోకి రానివ్వకుండా కొందరు అడ్డుకొన్నారని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసి బాధ్యులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తాసీల్దార్, పోలీసులను కోరారు. కార్యక్రమంలో నాగన్న, వెంకటయ్య, లక్ష్మణ్, నాగరాజు, భరత్, శ్రీనివాసులు, రాజు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం : కేసు నమోదు

జడ్చర్ల టౌన్, మార్చి 12 : మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటకు చెందిన మహేశ్ అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కావేరమ్మపేటకు చెందిన మహేశ్ కూలీ పనిచేసేవాడు. గతనెల 27వ తేదీన కూలీ పనికోసం వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు. గాలించినా ఆచూకీ లభించలేదని అతడి తల్లి వెంకటమ్మ మంగళవారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

బైక్ చోరీ

జడ్చర్ల టౌన్, మార్చి 12 : స్థానిక రైల్వే క్వాటర్స్ వద్ద నిలిపిన పల్సర్ బైక్ చోరీకి గురైంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా.. రైల్వే శాఖలో ట్రాక్‌మెన్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్ ఈ నెల 11వ తేదీ రాత్రి పల్సర్ బైక్‌ను రైల్వేక్వాటర్స్ వద్ద పార్కింగ్ చేసి గంట తర్వాత వచ్చి చూడగా, బైక్ కనిపించలేదన్నారు. ద్విచక్రవాహనం కోసం గాలించినా ఆచూకీ లభించలేదని లక్ష్మణ్ మంగళవారం జడ్చర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభ

జడ్చర్లటౌన్, మార్చి 12 : ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో బాదేపల్లి శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులను సాధించినట్లు పాఠశాల హెచ్ఎం వెంకటయ్య తెలిపారు. 43మంది విద్యార్థులు చిత్రలేఖనం పాల్గొనగా, 33 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించారన్నారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రతిభ కబర్చిన విద్యార్థులకు బహుమతులతోపాటు మెమెంటోలు అందజేశారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మిడ్జిల్, మార్చి 12 : ఈనెల 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని హెచ్ఎం సరస్వతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరశురాములు, కోట్యానాయక్, రాజేందర్‌గౌడ్, శ్రీశైలం, స్వర్ణలత పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలు అవసరం

- ఎన్‌జీసీ రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారిణి రాధిక

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి రాధిక

పాలమూరు, మార్చి 12 : ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడేందుకు నూతన ఆవిష్కరణలు అవసరమని ఎన్‌జీసీ రాష్ట్ర ప్రాజెక్ట్ అధికారి రాధిక అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రి సైన్స్ మ్యూజియంలో వేస్ట్ టూ వెల్త్ పేరిట ఏర్పాటు చేసిన ప్రదర్శన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల మానవాళితోపాటు అనేక ప్రాణులకు ముప్పు వాటిల్లుతుందని, దీని నుంచి బయటపడేందుకు విద్యార్థి దశ నుంచి అవగాహన కల్పించేందుకు వివిధ అంశాలపై పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలతో సృజనాత్మక వస్తువులను రూపొందించడం అభినందనీయమన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచనలకు పదునుపెట్టేలా ఎన్‌జీసీ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో 59 పాఠశాలలు పాల్గొనగా, మొదటి బహుమతి కోర్గల్ జెడ్పీహెచ్ఎస్, రెండో బహుమతి అప్పంపల్లి, బోయిన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్, తృతీయ బహుమతి మౌంట్ బేసిల్ హైస్కూల్, ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు భూత్పూర్, ఎదిర, ఆలూరు జెడ్పీహెచ్ఎస్, భూత్పూర్ కేజీబీవీకి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, జీహెచ్ఎం వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

చెక్‌పోస్టు వద్ద సూచనలు చేస్తున్న సీఐ శివశంకర్

నారాయణపేట, మార్చి 12 : లోక్‌సభ ఎన్నికల్లో జిల్లా సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని జిలాల్‌పూర్, ఎక్లాస్‌పూర్, కాన్‌కుర్తి, కృష్ణ బ్రిడ్జి, చేగుంట వద్ద మొత్తం 5 చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, బంగారం ఇతర విలువైన వస్తువులు అక్రమంగా రవాణా కాకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలన్నారు.

చెక్‌పోస్టుల తనిఖీ

పేట మండలంలోని జిలాల్‌పూర్, ఎక్లాస్‌పూర్ గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులను మంగళవారం పేట సీఐ శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సీఐ శివశంకర్ ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో పేట సీఐ వెంకటేశ్వర్లు, ఆచారి పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి

నారాయణపేట టౌన్, మార్చి 12 : అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం దుర్వినియోగం కాకుండా సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ విధానం అమలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాల్‌రాం డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఐసీడీఎస్ ప్రాజెక్టుకు బడ్జెట్ పెంచి ఎలా బలోపేతం చేయాలి, వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా పరిష్కరించాలని సమావేశంలో చర్చించకుండా నిరంతరం సేవలందిస్తున్న అంగన్‌వాడీలను అవినీతిపరులుగా చిత్రీకరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఒంటి పూట బడితోపాటు అంగన్‌వాడీలో పనిచేసే టీచర్లు, హెల్పర్లకు మే నెల సెలవులు ఇవ్వాలన్నారు. అనంతరం తాసీల్దార్ రాణాప్రతాప్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శశికళ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్యగౌడ్, సీఐటీయూ నాయకులు గోవిందరాజ్, జోషి, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మంజుల, పుష్ప, వరలక్ష్మి పాల్గొన్నారు.

క్రీడాకారిణికి వీసీ అభినందన

అనన్యశ్రీని అభినందిస్తున్న వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, మార్చి 12 : కేరళలోని కొట్టాయం ఎంజీ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహించిన మక్తల్‌కు చెందిన ప్రముఖ వాలీబాల్ క్రీడాకారిణి పి.అనన్యశ్రీని మంగళవారం పాలమూరు యూనివర్సిటీ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్ ప్రత్యేకంగా అభినందించారు. చైనాలో జరిగిన వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్, అస్సాంలో జరిగిన ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్‌లో సిల్వర్‌మెడల్, కేఐఐటీ యూనివర్సిటీ భువనేశ్వర్‌లో జరిగిన ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ గేమ్‌లో గోల్డ్‌మెడల్‌కు ప్రాతినిధ్యం వహించిందన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, అనన్యశ్రీ, వరలక్ష్మి, ఆనంద్ ఉన్నారు.

పిందె దశలో జాగ్రత్తలు తీసుకోవాలి

వీసీలో పాల్గొన్న వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు

పాలమూరు, మార్చి 12 : మామిడిలో పూత, పిందె దశలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్‌లో సూచించారు. హన్వాడ మండలం టంకరలో మామిడిలో సస్యరక్షణ చర్యలు, పండ్లు, కూరగాయల సాగుపై వీసీలో సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతల ఒత్తిడికి పంటల్లో కనిపించే లక్షణాలు గురించి స్థానిక వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బుద్ధిచెప్పాలి

మరికల్, మార్చి 12 : మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మందిపల్లితండాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు రైతుబంధు ఇవ్వలేని వారికి ఎందుకు ఓటు వేయాలన్నారు. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తానని చెప్పి ఇప్పటి ఆ ఊసే లేదని విమర్శించారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ బోనాలు

మక్తల్ టౌన్, మార్చి 12 : మక్తల్ మండలం వల్లభాపురం దత్తపీఠంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరిరోజు మంగళవారం రేణుక ఎల్లమ్మ బోనాల సమర్పణ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. పూజారి రాఘవేంద్ర అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు దత్తప్ప, ఎంపీపీ వనజ ఉన్నారు.

ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు విద్యార్థి ఎంపిక

పాలమూరు, మార్చి 12 : కేంద్ర యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కర్నాటకలోని గడగ్‌లో నిర్వహించే నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌నకు ఎంవీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్-6 విద్యార్థి శ్రావణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి మంగళవారం అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

దేవరకద్ర, మార్చి 12 : ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే వారి